


# చంద్రబాబు.. సిబిఐ విచారణకు సిద్దమా?



**నెల్లూరు, జనవరి 20 ప్రభాతవార్త** చంద్రబాబు నాయడు జీవితంలో ఎప్పడైనా ఒంటరిగా పోటీ చేసి దమ్ము, ధైర్యం నీకు ఉందా అని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. నెల్లూరులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అవినీతికి మోసానికి మూరుపేరు చంద్రబాబు నాయడుని, ఎన్నికల సమయంలో లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయటం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని మంత్రి కాకాణి పేర్కోన్నారు.అందుకే ప్రజలు చంద్రబాబును తరిమికొట్టినా మార్పు రాలేదన్నారు. కోర్టుకు వెళ్లి సిబిఐ విచారణ అడిగే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నంచారు. తాను ధైర్యంగా కోర్టుకు వెళ్లి తన మీద సిబిఐ విచారణ జరిపించమని కోరామన్నారు.స్కిల్ డెవలఫ్ మెంట్ కోసులో సుప్రింకోర్టు వరకు వెళ్లినా అక్కడా కూడా న్యాయ బద్దంగా కేసు జరిగిందని సాక్షాత్తు సుప్రింకోర్టు వెల్లడించడం జరిగిందన్నారు. అమరావతి పేరుతో కుంభకోణాలకు పాల్పడిన వ్యక్తి చంద్రబాబునాయడు కాదా అని ప్రశ్నంచారు. అధికారం, ఆదాయం కోసం, తప్ప ఎప్పడు అభివృద్ధి కోసం పని చేసిన దాఖలు లేవున్నారు. 600 హామీలను ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడ అమలు చేయలేదని, ఎన్నికల సమయంలో చందాల కోసం పోర్టు ప్రతినిదులను బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి మీద చేసిన వ్యాఖలను ఉప సహరించుకోవలసిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సూరా శ్రీనివాసులురెడ్డి అరెస్టు.. బుచ్చి పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డిని శనివారం నెలూ ్లరులోని ఆయన స్వ గ్రహంలో అరెస్టు చేసి బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌సే ్టషన్‌కు తీసుకొని వచ్చారు. విషయం తెలుసుకున్న పంచేడు గ్రామస్తులు,ఆయన అభిమానులు పెద్దఎత్తున పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. వెంటనే సిఐ హైమారావు,ఎస్.ఐ మహేంద్ర ఆందోళన కారులను నివారించేందుకు ప్రయత్నించారు. సూరా శ్రీనివాసులురెడ్డిని పోలీసులు జీపులో తీసుకొని వెళుతుండగా పంచేడు గ్రామానికి చెందిన మహిళలు ,సూరా అభిమానులు జీపుకు అడ్డం వెళ్లారు. సిఐ వారిని చెదరగొట్టి కోవూరు కోర్టుకి తరలించారు. సూరా శ్రీనివాసులురెడ్డిని జీపులో తరలిస్తున్నప్పుడు ఆయన అభిమానులు ఎమ్మెల్యేకి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం సిఐ హైమారావు స్దానిక విలేకర్లతో



మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం పరిధిలోని రాయల్‌వైన్స్ వెనుక బారు మూసి వేసిన తరువాత రాత్రి సమయంలో మద్యం అమ్ముతున్నారని సమాచారంతో షాపు వెనుకవైపు201 మద్యం బాటిల్స్‌ని పట్టుకోడం జరిగిందని అన్నారు.తిరిపాల్,అశోక్‌రెడ్డి, శ్రీను ,వాచ్‌మెన్ వీరందరు అక్రమంగా మద్యం అమ్ముతుండగా వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా రాయల్‌వైన్ యజమాని శ్రీనివాసులురెడ్డి మద్యం అమ్మిస్తున్నట్లు వారు చెప్పడంతో శ్రీనివాసులురెడ్డిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అందువల్ల శ్రీనివాసులురెడ్డిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.సూరా శ్రీనివాసులురెడ్డి అరెస్టు బుచ్చిరెడ్డిపాళెంలో చర్చ్నీయాంశం అయింది.

## అంగన్వాడీల రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కావలి ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో జాతీయ రహదారిపై అంగన్వాడీలు, హెల్పర్లు శనివారం రాస్తారోకో నిర్వహించారు. మానవహారంగా నిలబడి ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. దీంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ స్తంభించిపోయింది. అంగన్వాడీలు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 40వ రోజుకు చేరింది. కావలి ఆర్డీవో కార్యాలయం నుంచి నిరసన నినాదాలతో ఓవర్ బ్రిడ్జి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు బి.మధుసూదన్‌రావు, పి.తిరుపాలు, భాస్కర్, తుమ్మల వెంకయ్య,సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, టి.మాల్యాద్రి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్‌కుమార్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయలత, రఘురావమ్మ, సుభాషిణి, రమాదేవి, సౌజన్య, కళావతి, హిమబిందు తదితరులు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెల్ని తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. డిమాండ్లు పరిష్కరించకుండా ఎస్మా చట్టంతో పాటు ఉద్యోగాలు తీసివేస్తామని నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారులు తీవ్ర వత్తిడికి గురి చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్ని విస్మరించారన్నారు. గతంలో ఇంత మొండిగా ఏ ప్రభుత్వాలు వ్యవహరించలేదన్నారు. అంగన్వాడీలు, హెల్పర్లకు న్యాయం జరిగేంత వరకు సిపియం పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తుందని హెచ్చరికలు చేశారు.

## ఇనమడుగులో దొంగతనం
## - 10 సవర్ల బంగారు, కేజీ వెండి, నగదు అపహరణ





**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ సత్యానంద ఆశ్రమ సమీపంలో బి. సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు నివశిస్తున్నారు. ఇటీవల పండుగలకు గానూ కుటుంబ సభ్యులు బెంగుళూరులో ఉంటున్న కుమారులు దగ్గరకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేని విషయాన్ని పసిగట్టిన గుర్తు తెలియని దొంగలు గురువారం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న 10 సవర్ల బంగారం, కేజీ వెండి, 45 వేల రూపాయల నగదును అపహరించుకుపోయారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఇంటి పక్కవారు తలుపులు తెరచి ఉండడంతో సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వచ్చారని పిలవగా.. ఇంట్లో నుంచి సమాధానం రాలేదు. ఈ మేరకు కోవూరు పోలీసులుకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ట్రైనీ డీఎస్పీ హేమలత, క్లూస్ బృందం సభ్యులు సుధాకర్‌రెడ్డి ఇంటి తలుపులు, బీరువా వేలిముద్రలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ట్రైనీ డీఎస్పీ తెలిపారు. ఎవరైనా పక్క ఊరికి వెళ్తుంటే సమాచారాన్ని కోవూరు పోలీస్‌స్టేషన్‌కు చేరవేయాలన్నారు.

## సచివాలయాలు తనిఖీ చేసిన కమిషనర్ వికాస్‌మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి20,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలోని స్ధానిక ఆకుతోట,మాగుంటే లేఅవుట్,న్యూమిలిటరీ కాలనీ1,కోనేటి మిట్ట వారు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ శనివారం తనిఖీ చేశారు.కులగణన కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమపథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకు చేర్చాలని సూచించారు.అనంతరం సచివాలయాల్లోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు,నోటీస్‌బోర్డు,హాజరు రిజిస్టరు,స్పందన రిజిస్టర్లతో పాటు వివిధ సంక్షేమ పథకాల రిజిస్టర్లు పరిశీలించారు.సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సేవలు గడువులోపు పూర్తి చేయాలని,సాంకేతిక అంశాలపై కార్యాలయం నుండి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు కమిషనర్ సూచించారు.ఎస్.డి.జి సర్వే,భూహక్కు,ఎపి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి,సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు.స్పందన,జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు,ఆస్థిపన్ను,యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని,తమకు నిర్ధేశించిన పన్నుల వసూళ్ళ లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అంగన్‌వాడీల రాస్తారోకో

**ఆత్మకూరు,జనవరి20,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా 40రోజులుగా తమ సమస్యల సాధనంకోసం అంగన్‌వాడీ కార్యకర్తలు , హెల్పర్లు చేస్తున్న సమ్మె చేపట్టి నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం పలు కార్యక్రమాలను చేపడుతూ శనివారం ఆత్మకూరు పట్టణంలోని సోమశిలరోడ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంటసేపు చేపట్టిన ఈకార్యక్రమం ద్వారా తమ నిరసనలు తెలియజేయడంతో రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించేలా చర్లయు తీసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు కోరారు.

# అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసనలో ఉద్రిక్తత







**నెల్లూరు టౌన్, జనవరి 20, ప్రభాతవార్త** నెల్లూరు నగరం వీఆర్సీ సెంటర్‌లో శనివారం రాస్తారోకో, మహాధర్నా నిర్వహించిన అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసన రసాబసగా మారింది. శనివారం గాంధీ బొమ్మ వద్ద నుంచి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు ర్యాలీగా వీఆర్సీ సెంటర్ అంబేద్కర్ చేరుకొని రాస్తారోకో మహాధర్నా నిర్వహించారు. దీంతో భారీగా ట్రాఫిక్ అస్తమించింది. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రయత్నించిన పోలీసులు అంగన్‌వాడీ ఉద్యోగుల మధ్య తోపులాటలో అనేక మందికి గాయాలు అయ్యాయి. అంగన్‌వాడీ వర్కర్స్ గత నెల 12వ తేదీ నుంచి చేపట్టిన నిరసన శనివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. ఈ రాస్తారోకో ఫలితంగా సుమారు మూడు గంటల సేపు ట్రాఫిక్ స్తంభించింది. నగరంలోని సండే మార్కెట్, సుబేదారి పేట నుంచి మూడు హాళ్ల వైపుగా వీఆర్సీ మార్గాన, కూరగాయాల మార్కెట్ మద్రాస్ బస్టాండ్ తదితర మార్గాల ద్వారా వాహన చోదకులు రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగి పోలీసులకు అంగన్‌వాడీ వర్కర్స్ మధ్య తోపులాటలు జరిగాయి. పోలీసులు, సీఐటీయు నాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతంగా ఈడ్చుకెళ్లి అరెసున చేశారు. ఈ తోపులాటలో సీఐటీయు నాయకులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు పలువురికి గాయాలు అయ్యాయి. రాస్తారోకోను భగ్నం చేయడానికి పోలీసులు సీఐటీయు నాయకులను అరెస్టు చేయడానికి ప్రయత్నించారు. సీఐటీయు నాయకులు అరెస్టుని అంగన్‌వాడీ ఉద్యోగులు అడ్డుకున్నారు. అంగన్‌వాడీలు, పోలీసుల మధ్య తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొని తోపులాట జరిగింది. పోలీసులు అంగన్‌వాడీ మహిళలని దౌర్జన్యంగా నెట్టి వేశారని నిర్వాహకులు మండిపడ్డారు. నాయకులను పోలీసు వ్యానులో విసిరిపడేశారు. పోలీసు వ్యాన్‌కి అంగన్‌వాడీ మహిళలు అడ్డంగా కూర్చుని నాయకులను తీసుకెళ్లనీయమని అడ్డుకున్నారు. ఒకటిన్నర గంట సేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనలో పలువురికి గాయాలు కాగా నలుగురు అంగన్‌వాడీ కార్యకర్తలు అస్వస్థతకు గురయ్యారు. సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.అజయ్ కుమార్, టీవీవీ ప్రసాద్ సైతం సొమ్మసిల్లి పడిపోయారు

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సత్వర చర్యలు




**నెల్లూరు అర్బన్,జనవరి20,ప్రభాతవార్త** సెల్‌ఫోన్లు మాట్లాడుతూ,మద్యంతాగి వాహనాలునడిపే వాహనదారులపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలని,రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సత్వర చర్యలుచేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్ తెలిపారు.శనివారం జాతీయ భద్రతా మాసోత్స వాలను పురస్కరించుకుని కలెక్టరేట్లోని యస్.ఆర్ శంకరన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కుటుంబంలో ఏ వ్యక్తి అయినా ప్రమాదంలో మరణించినా వారి కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని,వాహనాలను నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తూ తమ ప్రాణాలను ప్రమాదం సంభవించకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనం నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని తెలిపారు.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతీయ భద్రత అధికారులు,పోలీసులు సమన్వయంతో పనిచేసి వారి విధినిర్వహణలో అలక్ష్యం వహించరాదన్నారు.
భారతదేశంలో ప్రమాదాల భారన పడి మరణించేవారి సంఖ్య ప్రతి సంవత్సరం ఎక్కువగా నమోదవుతుండడంతో, ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం నేషనల్ హైవే అధారిటీ వారు రోడ్డుభద్రతా వారోత్స వాలను రోడ్డు మాసోతత్స వాలుగా మార్చి,ప్రజలకు అవగాహన పెంచాలని నిర్ణయం తీసుకున్నారన్నారు.జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19వరకు నెలరోజుల పాటు విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రత శాఖద్వారా చర్యలు చేపడతారన్నారు.జిల్లా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చందర్ మాట్లాడుతూ ఈ నెలరోజుల పాటు లారీ డ్రైవర్లుకు,ఆటోడ్రైవర్లకు,వాహనాలను నడపడంలో అవగాహన పెంపొందిస్తామన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో,జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ రకాల వ్యాసరచనలు,క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు.తొలుత ఈ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు,పోస్టర్లను,బ్యానర్లను జాయింట్ కలెక్టర్,అధికారులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పిఏవిఆర్పిబి ప్రసాద్,డిఎస్పీ అబ్దుల్ సుభాన్,సిటీ ప్లానింగ్ అధికారి దేవికుమారి,ఇన్చార్జ్ ఆర్డిఒ మురళి,ఆర్టీసి ఆర్ఎం శేషయ్య,డిఐఒసి సురేష్‌బాబు,ఎన్‌హెచ్ఎఐ అధికారి సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 2వరోజు కొనసాగుతున్న హుండీ లెక్కింపు



**అనుమసముద్రంపేట,జనవరి20,ప్రభాతవార్త** :ఏఎస్‌పేట దర్గా హుండీ లెక్కింపు 2వరోజు శనివారం వక్ఫ్‌బోర్డ్ రెవెన్యూ పోలీస్ అధికారుల సమక్షంలో కొనసాగించారు. మొదటిరోజైన శుక్రవారం రెండు హుండీలు లెక్కబెట్టగా 25,92,951 రూపాయలు రాబడితోపాటు 1170గ్రాముల వెండి, 2.930 మిల్లిగ్రాముల బంగారం వచ్చిందని దర్గా ఇఒ షేక్ మహ్మద్ హుసేన్ తెలిపారు.శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 3వ హుండీ లెక్కబెట్టగా 15,01,570రూపాయల నగదు, 604గ్రాముల వెండి, 1.450మిల్లిగ్రాముల బంగారం వచ్చిందని, మధ్యాహ్నం నుండి 4వ హుండీ లెక్కింపు కొనసాగుతుందన్నారు. వచ్చిన నగదు బంగారం వెండిలను ఎప్పటికప్పుడు పంచనామాలు రాసి స్థానిక కెనరాబ్యాంక్ దర్గా అకౌంట్లో జమచేయడం జరుగుతుందన్నారు. మరో 10హుండీలున్నాయని అవి కూడా పూర్తయ్యేవరకు ఈ లెక్కింపు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దర్గా సజ్జాదా నషీన్‌ఎస్‌జిఎన్ హాఫీజ్‌పాషా, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సూపర్నెంట్‌లు షేక్ ఇబ్రహీం, షేక్ గౌస్‌మొహిద్దీన్, నెల్లూరు, ఒంగోలు ఇన్స్‌పెక్టర్‌లు షేక్ ఖుదావన్, షేక్ అహ్మద్‌బాషా, దర్గా ఇఒ2 షేక్ షఫీఫ్, విఆర్ఒలు మీావలి, రమణయ్య పాల్గొనగా పేట ఎస్ఐ జి.నరేష్ ఆదేశాలతో హెడ్‌కానిస్టేబుల్ రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాలకొండ ఆదాయం రూ.9.12లక్షలు



**వలేటివారిపాలెం జనవరి 20, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. తద్వారా సా ్వమివారికి రూ.9,12,817ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.8,550లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.28,160లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.44,400లు,వాహనపూజల వలన రూ.4,140లు, ప్రత్యేకదర్శనం రూ.2,99,300లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,480లు,రూముల అద్దెలు రూ.33,460లు,కవర్లు అమ్మకం వలన రూ.6,300లు,అన్నదానం నిమిత్తం రూ.2,40,040లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,06,755లు విరాళాలు రూ.40,432లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.ఈ మేరకు భక్తుల ఏర్పాట్లును ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించడం తథ్యం




**కొడవలూరు జనవరి 20 ప్రభాతవార్త :** జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి పీఠం అదిరోహించడం తథ్యం అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని మరోసారి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధిరోహించాలని కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం నందు శనివారం శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేపట్టిన “నారికేళ సహిత పాదరస లింగేశ్వర మహారుద్రాభిషేకం మహాయజ్ఞం” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయల మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపి వేపిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు అనీల్‌కుమార్ యాదవ్, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెలే ప్రసన్నకుమార్‌రెడ్డి అర్చకులతో, మేళతాలాలతో, మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. వారు స్వామి వారిని దర్శించుకుని పూజలో చేశారు. అనంతరం మహాలింగానికి బిల్వాభిషేకం , రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకుల చేతు మీదగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదగా రాష్ట్ర వ్యవసాయ శాఖ వర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపి వేపిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ మేకపాటి రజగోపాల్ శాలువాలతో సత్కరించారు, అనంతరం కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు శాసన సభ్యుల నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ సంకల్పం బలమైనదని,ఈ “మహారుద్రాభిషేకం మహాయజ్ఞం” వలన తిరిగి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అదిరోహించడం తథ్యం అని పేర్కొన్నారు. అనంతరం ఈ కాక్యక్రమంతో మాజీ మంత్రి, నెల్లూరు శాసనసభ్యులు రాష్ట్రంలో 150 స్థానాలు గెలవటం ఖాయం అని వెల్లడించారు. మహారుద్రభిషేకం సందర్భంగా ఏర్పాటు చేసిన జానపద కళాకారుల నృత్యాలు, అలంకరణాల, తదితర సంస్కృతిక కార్యకళాపాల అతిథులను మరియ చూపరులను విశేషంగా అకటుకున్నాయి. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చతపతిరావు, కోవూరు యవజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజీత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గోన్నారు.

## కులగణనకు సహకరించండి



**సీతారామపురం జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను పొరపాటు లేకుండా పకడ్బందిగా ఈనెల 28 నాటికిపూర్తి చేయాలని పబ్బులేటిపల్లి సచివాలయ ప్రత్యేకాధికారి బాలినేని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.ఆయన శనివారం మండల పరిధిలోని గ్రామాలలో నిర్వహిస్తున్న కులగణన కార్యక్రమాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 28 వరకు షెడ్యులు ఇచ్చింది. అందుకు తగిన విధంగా కులగణన నిర్దేశగడువులోగా పూర్తి చేయడానికి సచివాలయ సిబ్బంది కార్యచరణ ప్రణాళిక పూర్తి చేయాలని అన్నారు.వాలింటర్లందరు సర్వేలో విధిగా పాల్గోనాలని విధులలో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం సర్వే జరిగే కాలంలో ఎవ్వరైనా ప్రజలు అందుబాటులో లేకుంటే వారు 28 తరువాత వారి సచివాలయంలో నమోదు చేసుకొని అవకాశం ఉందని అన్నారు. తమ ఇంటి వద్దకు వచ్చే వాలింటరీలకు ప్రజలు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ శామ్యల్, వాలింటరీలు, తదితరులు పాల్గోన్నారు.

## యానాదులకు రాజకీయ అవకాశాలు ఇచ్చే పార్టీలకే మద్దతు



**సంక్రాంతిపల్లి(రాపూరు),జనవరి20ప్రభాతవార్త :** రాష్ట్రంలోని యానాదులకు రాజకీయ అవకాశాలు కల్పించే రాజకీయ పార్టీలకే వచ్చే ఎన్నికలలో మద్దతు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర యానాది సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెసి పెంచలయ్య తెలిపారు. శనివారం ఆయన రాపూరు మండలంలోని సంక్రాంతిపల్లిలో యానాది కాలనీలో పర్యటించి వారితో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కెసి పెంచలయ్య మాట్లాడుతూ యానాదులతో ముఖాముఖి కార్యక్రమంలో బాగంగా వెంకటగిరి నియోజకవర్గంలోని సంక్రాంతిపల్లికి వచ్చినట్లు తెలిపారు. ఇందులో బాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 1500 యానాది కాలనీల్లో పర్యటించడం జరుగుతుందని,4 లక్షల యానాది జనాభా, 1.80 లక్షల యానాది ఓటర్లను నేరుగా కలుసుకోని వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వారి సమస్యలను తెలుసుకోని వచ్చే ఎన్నికలలో ఎవరికి మద్దతు ఇవ్వాలో ప్రకటిస్తామన్నారు. యానాదులకు రాజ్యాధికారం, ప్రత్యేక కార్పోరేషన్ అంశాలను ఇక్కడి వారికి వివరించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కెసి పెంచలయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేవూరు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకని రవీంద్ర బాబు, మహిళా ఆధ్యక్షురాలు చెంబెటి ఉషా, చలంచర్ల కలుగోలమ్మ, మస్తాన్, శ్రీకాంత్, శీనయ్య, శివయ్య,ఈశ్వర్, పోలయ్య, చిన సుబ్బయ్య తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి





**కావలి, జనవరి 20 ప్రభాతవార్త :** కావలి పట్టణ పరిధిలోని మహేంద్ర లేఅవుట్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావు న్నాయి. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం నందనవనం గ్రామానికి చెందిన షేక్ శ్రీనివాస్(39) కారు టైర్ పంక్చరైంది. కారును కంట్రోల్ చేసుకోలేక ఫెన్సింగ్ రాళ్ళను గుద్దుకుని కారు తిరగబడింది. దీంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ పది సంవత్సరాల క్రితం బెంగుళూరులో బొమ్మనహళ్లి గ్రామానికి చెందిన ఆయేషాను వివాహం చేసుకున్నాడు. వారికి మూడు నెలల పాప. తన భార్యను, కుమార్తెను బెంగుళూరులో వదిలిపెట్టి కారులో స్వగ్రామానికి వస్తుండగా ఈ సంఘటన జరిగింది. రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంగం బ్యారేజి వద్ద పంపింగ్ స్కీమ్‌ను పరిశీలించిన మేయర్ స్రవంతి



**సంగం జనవరి 20 ప్రభాతవార్త:** సంగం బ్యారేజి వద్ద నెల్లూరు మున్సిపాల్టీకి వాటర్‌ను సరఫరా చేసే పంపింగ్ స్కీంను మేయర్ స్రవంతి జయవర్ధన్ పరిశీలించారు. పంపింగ్ స్కీంను పరిశీలించిన ఆమె అక్కడ రికార్డులను పరిశీలించారు. పంపింగ్ స్కీంలో తలెత్తిన చిన్నచిన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు.రానున్న వేసవి నేపద్యంలో నెల్లూరు ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేసేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశానుసారం పంపింగ్ స్కీంను పరిశీలించడం జరిగిందని చెప్పారు. కౌన్సిలర్లు,అధికారులు,వైసిపి నాయకులతో కలిసి పరిశీలించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బొబ్బల శ్రీనివాసులయాదవ్ ,కారో ్పరేటర్లు విజయలక్ష్మీ లు పలువురు అధికారులు ఆమె వెంట ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని సత్కరించిన వైఎస్ఆర్‌టిఎ నేతలు



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త :** కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ను ఆయన ఛాంబర్‌లో వైఎస్ఆర్‌టిఎ నేతలు శనివారం దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించారు. వైఎస్ఆర్‌టిఎ డైరీ, క్యాలెండర్లను కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎ నాయకులు షేక్ మునీర్‌జాన్, నందనవనం మధుసూదన్‌రావు, వినయ్‌కుమార్, భాస్కర్ నారాయణ, సాయిరెడ్డి, జిలానిబాషా తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్‌లో జనం కోసం జనసేన కార్యక్రమం



**నెల్లూరు,జనవరి20 ప్రభాతవార్త-విద్య :** శనివారం నగరంలోని స్థానిక 48వ డివిజన్ పరిధిలోని వీబీఎస్ కళ్యాణ మండపం, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లో జనంకోసం జనసేన, భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మను క్రాంత్‌చెన్నారెడ్డి పర్యటించారు. స్థానికులతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఎక్కడ చూసినా దోమలు విజృంభిస్తున్నాయని, డ్రైనేజీ కాలువల్లో మురుగు కదలడం లేదన్నారు. గతంలో చేసిన మాదిరిగా ఫాగింగ్ చేసే పరిస్థితి ఎక్కడా కనిపించటం లేదన్నారు. దుర్గంధంతో ఈ ప్రాంతంలో అంటురోగాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో పేదల, మధ్యతరగతి ప్రజల జీవన విధానం దుర్భరంగా తయారైందని, రానున్న రోజుల్లో జనసేన,తెలుగుదేశం ప్రభుత్వాల సమే ళ్లనంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ ఏర్పాటు జరిగిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, షేక్ .ఆలియా, డివిజన్ జనసేన ఇన్‌చార్జ్ సురేష్, టిడిపి ఇన్‌చార్జ్ పెంచలయ్య, నాయకులు కంతర్, అజయ్‌బాబు, జీవన్,సాయి, మోహన్, శ్రీకాంత్, భీమయ్య, శేషయ్య, సుమంత్,హర్ష, తేజ తదితరులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని కలిసిన సీరియల్స్ దర్శకులు వేణుగోపాల్



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త :** పలు సీరియల్స్‌కు దర్శకత్వం వహించిన కావలి ప్రాంత వాసి దర్శకులు కవర్తపు వేణుగోపాల్ కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రా మికవేత్త, కావలి తెలుగుదేశం నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని కలిశారు. శనివారం కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లారు. కృష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు పట్ల ఆయన అభినందించారు. సమాజానికి కృష్ణారెడ్డి లాంటి వ్యక్తి అవసరం ఎంతో వున్నారు. శశిరేఖా పరిణయం, లక్ష్మీకళ్యాణం, మిటాయి కొట్టు చిట్టెమ్మ, తదితర సీరియల్స్‌కు వేణుగోపాల్ దర్శకత్వం వహించారు. వేణుగోపాల్‌తో పాటు ఆవుల సుబ్బారావు, చాపల వెంకటేశ్వర్లు కలిశారు.

## అభివృద్ధి పాలన తెదేపా సొంతం

**వింజమూరు ,జనవరి20,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశంపార్టీ సొంతమని ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు. శనివారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మీ బొల్లినేని ప్రజాదీవెన కార్యక్రమాన్ని సిద్ధార్థనగర్, అశోక్‌నగర్, అరుందతీయవాడ, సాతానువారిపాళెం, లెక్కలవారిపాళెం గ్రామాల్లో ప్రజా దీవెన యాత్ర కొనసాగింది. బొల్లినేని ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్‌సిక్స్ మానిఫెస్టోతోపాటు జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ మరో మారు టిడిపి ఆశీర్వదించాలని కోరారు. 2019 ఎన్నికల్లో ఒక్కచాన్స్ అంటూ జగన్మోహన్‌రెడ్డిఅధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల గొంతు కోస్తున్నాడన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రానికి శని దాపురించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి దిగజారిపోయిందన్నారు. అన్ని రకాలుగా రాష్ట్రం నాశనమైందన్నారు. రాష్ట్రాన్ని సక్రమమైన మార్గంలో నడపాలంటే చంద్రబాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. నేడు వైసిపి నేతలు దోచుకోవడం, దాచుకోవడం , రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడం మినహా రాష్ట్రానికి చేసింది ఏమీలేదన్నారు. ప్రశ్నించినవారిపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి వివక్ష , నిబంధన లేకుండా మహాశక్తి , తల్లి కి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒకొ క్కరికి 15వేల రూపాయలను అందిస్తామన్నారు. ఆడబిడ్డ నిధి నుండి 18ఏళ్ళు నిండిన ప్రతి ఆడపిల్లకు నెలకు 1500రూపాయలు అందిస్తామని, దీపం పథకం కింద ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాతకు ప్రతి ఏటా 20వేలు ఆర్థికసాయం , పేదలను సంపన్నులను చేసే పూర్ టు రిచ్ పథకం , యువతకు ఉపాది, నిరుద్యోగులకు యువగళం నెలకు 3వేల రూపాయల భృతి, ఇంటింటికి మంచినీరు , ప్రతి ఇంటికి ఉచిత తాగునీటి కొళాయి కనెక్షన్, బిసిలకు రక్షణ చట్టం కల్పిస్తామన్నారు. కావునప్రజలు ఆలోచించి టిడిపికి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా టిడిపి కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ మండల పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండలప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, మాజీ పట్టణ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులునాయుడు, ఎన్‌డిసిసి డైరెక్టర్ యారం కృష్ణయ్య, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, మహిళానాయకురాలు నూతలపాటి జయలక్ష్మి, నాయకులు పాములపాటిమాల్యాద్రి, చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, ఓంకారం వేణుగోపాల్, షేక్ ఖాజావలి, షేక్‌బాదుల్లా, అబ్దుల్ నబి, గూడూరు రామచంద్రారెడ్డి , పి.మాల్యాద్రి, తిరుపతాచారి, బొగ్గవరపు వేణు, జనసేన నాయకులు బండారు సత్యనారాయణ, ఇ మ్రాన్, కమతం శ్రీనివాసులు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తరఫన పోటీ చేయునున్నా అభ్యర్థులందరూ ఘనవిజయం సాధించాలి



**కొడవలూరు జనవరి 20 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని మరోసారి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధిరోహించాలని కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెం నందు శనివారం శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేపట్టిన "నారికేళ సహిత పాదరస లింగేశ్వర మహారుద్రాభి షేకం మహాయజ్ఞం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు ఎంపి, రూరల్ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజా కార్యక్రమాలలో పాల్గొని, మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఘనవిజయం సాధించాలని, కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలలో వైయస్సార్సీపీ ఎమ్మెల్యేలుగా ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆదాలప్రభాకర్‌రెడ్డి ఘన విజయం సాధించాలని అదేవిథంగా నెల్లూరు పార్లమెంటు స్థానం, జిల్లాలోని అన్ని నియోజకవర్గంలో వైసీపీ తరఫన పోటీ చేయునున్నా అభ్యర్థులందరూ మంచి మెజారిటీ సాదించాలని అకాంక్షిస్తూ దేవుని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదగా అభినందన గౌరవ సత్కారాన్ని పొందారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైస్సార్సీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, వేలూరు శ్రీధర్‌రెడ్డి, నెల్లూరు పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి





**కందుకూరు,జనవరి20,ప్రభాతవార్త** త్వరలో రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ సంబంధింత అధికారులకు సూచించా రు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలను భద్రపరచడం,ఈవీఎంల ర్యాండమైజేషన్,డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో భవానాలను ఆయన శనివారం పరిశీలించారు.నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈవిఎంల కోసం ఎంపిక చేసుకుని వినియోగించుకోవాలన్నారు.నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలుగా వినియోగించే పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని మౌళిక సదుపాయాలులేని చోట త్రాగునీరు,టాయిలెట్స్ , విద్యుత్‌లైట్లు,ఫ్యా న్లు,ర్యాంపులు, 31వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురితం చేయాలన్నారు.ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరపాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్ర.మండల,నియోజకవర్గ జిల్లా కేంద్రాల్లో నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.ఆయా కళాశాలల్లో జాయతీ ఓటర్ల దినోత్సవం నిర్వహించి యువత చేత ప్రతిజ్ఞ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ విద్యాధరి,బ్రహ్మయ్య,మున్సిపల్ కమిషనర్ మనోహర్,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆరుతడి పంటలకు నీటి విడుదల చేయాలి.....**రాళ్లపాడు రిజర్వాయర్ కింద రాళ్లపాడు,సాయిపేట తదితర గ్రామాల్లో ఆరుతడి పంటకు నీటిని విడుదల చేయాలని వరికూటి కృష్ణారెడ్డితోపాటు మరికొందరు రైతులు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి నియోజకవర్గంలో సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్‌తో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో చర్చించారు.

## అబ్దుల్ వాహబ్ సాహెబ్‌కు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి

**కావలి, జనవరి 20 ప్రభాతవార్త :** కావలి పట్టణం కసాయి వీధికి చెందిన టిడిపి నేత, మాజీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ సర్దార్ కిర్మాణి తండ్రి, ఆర్టీసి విశ్రాంత ఉద్యోగి అబ్దుల్ వాహబ్ సాహెబ్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి మృతదేహం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పోలినేనిపాలెం ఆటల పోటీలు-స్ఫూర్తిదాయకం



**వలేటివారిపాలెం జనవరి 20, ప్రభా తవార్త :** మండలంలోని పోలిన ేనిపా లెంలో గత 10రోజులుగా నిర్వ హిం చిన మండల స్థాయి క్రికెట్ టోర్న మెంటు ఆటలపోటీలు పలు వురికి స్ఫూర్తిదాయకం నిలిచాయి. పారద ర్శకంగా, నిబందనల మేరకు ఈ పోటీలు నిర్వహించడంతో నిర్వహకులు పలువురు ప్రశంసలు అందుకున్నారు. యువకుడు ఉత్సాహవంతుడు 10వ వార్డు మెంబరు ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర ్యంలో సంక్రాంతి సంద`ర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఆ నెల12 వతేదీన స్థానిక ఎస్సైబిబి మహేంద్రనాయక్ ప్రారం భించారు.మొత్తం 30టీంలు పాల్గొన్నాయి.వారం రోజులుగా హోరాహోరీగా వీటి మధ్య పోటీలు నెలకొ న్నాయి.పోలినేనిపాలెం మరియు కూనిపాలెం టీంల మధ్య ఫైనల్స్ జరిగాయి.ఇందులో కూనిపాలెం టీంకి మొదటి బహుమతిగా రూ.15వేలు,పోలినేనిపాలెం టీం ద్వితీయ స్థానం పొందగా రూ.10వేలు చొప్పున బహుమతులు అందుకున్నారు.ఎండ్లూరి హనుమంతరావు,గాజులవర్తి మాల్యాద్రిలు చేతులు మీదుగా ఈ బహుమతులు అందచేశారు.దీంతో గ్రామస్తులుతో పాటు పలువురు విశ్లేషకులు నిర్వహకులు సేవాబావాన్ని, పట్టుదలను ప్రశంసించారు.

## కోదండరామస్వామి ఆలయంలో రామాయణంపై క్విజ్ పోటీలు



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** కావలి పట్టణ దక్షిణంపేట కోదండరామస్వామి ఆలయంలో గ్రీన్ హ్యాండ్స్, సేవ్ ప్లాంట్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం 'రామాయణం'పై క్విజ్ పోటీలు నిర్వహించారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి లోపు 90 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. రామాయణం పద్యాలు, పాటలు తదితర వాటిపై పోటీలు నిర్వహించారు. 90 మంది విద్యార్థులకు తీర్థప్రసాదాలతో పాటు పెన్నులు, బహుమతులు అందజేశారు. నాలుగు బ్యాచ్‌లుగా ఈ పోటీలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మ న్ శేగు శ్రీనివాసులు, సంస్థల నిర్వాహకులు వేమూరి గాయత్రి, బొగ్గవరపు శ్రీలక్ష్మి, వేమూరి సువర్ణ, తాతా శైలజ, ఇన్నమూరి హేమలతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 90 మంది విద్యార్థులు, వారి తల్లులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

## ఎమ్మెల్యే విజయీభవ యాత్రను విజయవంతం చేయండి



**ఆత్మకూరు,జనవరి20,ప్రభాతవార్త** : ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రగతి మండలంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలనను మరోమారు ప్రజలందరికి గుర్తు చేసేందుకు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలను నిర్వహించేందుకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్రను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు కోరారు. శనివారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికాంప్ కార్యాలయంలో పట్టణ వైసిపి నాయకులు , ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్ర ఈనెల 23న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు నరసాపురం, మధ్యాహ్నం 12గంటలకు శాంతి నగర్, మధ్యాహ్నం 3.30గంటలకు వెంకట్రావుపల్లి, సాయంత్రం 6గంటలకు జాలయ్యనగరం, సాయంత్రం 7గంటలకు ముస్తాపురంలో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రపతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి




నెల్లూరు కార్పొరేషన్,జనవరి20,ప్రభాతవార్త వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన క ల్పించి,అర్హులందరికీ పథకాలు వర్తింపచేయాలని నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,సెక్రటరీ హేమవ తిలు సూచివాలయ సిబ్బందికి సూచించారు.స్థానిక బ్రహ్మా నం దపురంలోని అంబేద్కర్ నగర్,గ్రాండ్ ట్రంక్‌రోడ్డు,గాంధీబొమ్మ సమీపంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం,శిబిరాల ద్వారా అవగాహన క్యాంపులను శనివారం నిర్వహించారు.క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం,అవగాహన,అర్హులైన వారికి రిజిస్ట్రేషన్లు,ఆ ధార్ అప్డేడ్,పిఎమ్ స్వనిధి పథకం,ముద్రలోన్,బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సాదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని వారు తెలిపారు.కేంద్రసంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు.ఈ నెల 25వ తేదీ వరకు నగరపాలక సంస్థ పరిధిలో 8ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి,కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి,అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వాకాటి నారాయణరెడ్డి,మండ్ల ఈశ్వరయ్య,ఆదినారాయణ,సురేంద్రరెడ్డి ,ఆంజనే యరెడ్డి ,శ్రీనివాసులు,ముక్కు రాధాకృష్ణ గౌడ్,రవిశంకం ్,అశోక్,రాజే శ్వరి,విజయశ్రీ, విజయకుమార్,సురేష్,వీరాస్వామి, యశ్వంత్‌సింగ్,ప్రవీణ్,వివిధ బ్యాంకుల ప్రతినిధులు,నగర పాలక సంస్థ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతీర్థం కార్యక్రమం




**నెల్లూరు కార్పొరేషన్,జనవరి20,ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వ గృహ,పట్టణ వ్యవ హారాల మంత్రిత్వశాఖ సూచనలమేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని దేవా లయాల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేలా రూపొందించిన స్వచ్ఛతీర్థం కార్యక్ర మాన్ని శనివారం నిర్వహించారు.నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ పార్కు, సాయిబాబా గుడి,రాజ రాజేశ్వరి అమ్మవారి దేవాల యం ,రంగ నాయకస్వామి దేవాలయం ప్రాంగ ణాలను శుభ్రంచేసి,దేవాలయాలకు ఆధ్యాత్మికశోభ వచ్చేలా ప్రాంగణాలను తీర్చి దిద్దారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈలు చాణక్య,అర్చిత ,సాయి కృష్ణ,సచివాలయాల ఎమినిటిస్ కార్యదర్శులు,శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that **Smt. Vonteru Aravinda,** W/o Malyadri, aged about 34 years, R/o Block-II, Q-43, New Police Quarters, Ravi Petrol Pump,Gosha Mahal, Nampally, Begum Bazar, Hyderabad-500012, has approached M/s Shriram Finance Ltd, Ameerpet Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed Doct. No. 5187/2022, dated 20-10-2022, by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest overthe schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **Smt. Vonteru Aravinda, W/o Malyadri,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

**All that House bearing No.1-10A10-1551 Ru, situated at Yallayapalem Gram Panchayat, Kodavaluru Mandal, Sri Potti Sriramulu Nellore District, Andhra Pradesh State,** and Bounded as follows:
**NORTH:** Road, **SOUTH:** Land and House of Vonteru Malyadri, **EAST:** Road, **WEST:** Land and House of Vonteru Malyadri

For Nomos Vistas, The Lawyers,
**Govardhan Venu,**
**Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
**Mob:- 9849091266**

## కొండబిట్రగుంటలో ధర్మ ప్రచారం



**బిట్రగుంట, జనవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వం స్వామి దేవస్థానంలో శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మ ప్రచారంలో భాగంగా భజన మండలిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో ఊంజల్ సేవ



**బిట్రగుంట, జనవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవ స్థానంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్న దాన కార్యక్రమాలు, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో దైవదర్శనానికి విచ్చేసిస్వామి వారి తీర్థప్రసాదాలు స్వీక రించారు.

## వృద్ధుల ఆశ్రమాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పార్వతి వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం కోవూరు ఎంపీడీవో శ్రీహరి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమంలో ఉంటున్న వృద్ధులతో నిశితంగా మాట్లాడారు. మీరు ఏ ప్రాంతం నుంచి వచ్చారు.. ఇక్కడికి వచ్చి ఎన్ని సంవత్సరాలు అయింది.. ఈ ఆశ్రమంలో మీకు ఆలనా పాలనా భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయంటూ వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఈ ఆశ్రమంలో 27 మంది వృద్ధులు ఉంటున్నారని నిర్వాహకులు తెలిపారు. వారందరికీ క్రమం తప్పకుండా టైమ్‌కు అల్పాహారం, స్నాక్స్, భోజనం అందిస్తున్నట్లు వృద్ధులే స్వయంగా ఎంపీడీవోకు తెలియజేశారు. ఈ ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ పింఛన్లు వస్తున్నాయా అని అడగగా.. కేవలం ఒకరికి మాత్రమే పింఛన్ రావడం లేదని, మిగతా అందరికీ వస్తున్నాయని వృద్ధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి ఆ వృద్ధుని వివరాలను నమోదు చేసుకున్నారు. త్వరలో పింఛన్ అందించేలా చర్యలు తీసుకుంటామని చిన్నా అనే వృద్ధునికి హామీ ఇచ్చారు.

## 40వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీ ధర్నా



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట తమ న్యాయమైన కోర్కెల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్షలు శనివారం 40వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జె. వెంకమరాజు మాట్లాడుతూ అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్నా జిల్లా నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. వీరు చేస్తున్న సమ్మెను పోలీసుల ద్వారా అణచి వేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు విజయ్‌కుమార్, శేషయ్య, సుబ్బారావు, అఫ్రోజ్, చాన్‌బాషా, రమేష్, అంగన్‌వాడీ నేతలు సుజాతమ్మ, శేషమ్మ, విజయమ్మ, సుభాషిణిలు ఉన్నారు.

## గీతాంజలి అధ్యాపకురాలు గాయత్రికి డాక్టరేట్



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళా శాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న వి. గాయత్రికి శ్రీచంద్రశేఖర సరస్వతి విశ్వ మహా విద్యాలయ కాంచీపురం నుంచి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ మేరకు శనివారం గాయత్రిని కళాశాలలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గాయత్రి సీఎస్ఈ విభాగంలో ఏజ్ అండ్ క్రాస్ అప్రోచ్ ఫర్ రేటింగ్ ఇన్ మ్యానెట్స్ అనే అంశంపై పీహెచ్‌డీ చేయగా.. ఈ అంశంలో గాయత్రికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అందించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సూ బ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కెజ సందీప్‌కుమార్, కళాశాల డీన్ డాక్టర్ టీవీఎల్ఎన్‌వీ కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

## ఉత్సాహంగా సాగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు

**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త :** కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రికెట్ సెమీ ఫైనల్స్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. మొదటిగా కోవూరు సచివాలయం-1 బ్యాటింగ్ చేసి 117 పరుగులు సాధించగా.. పడుగుపాడు సచివాలయం-2.. 90 పరుగులు సాధించి ఓటమి పాలైంది. అదేవిధంగా రెండవ మ్యాచ్‌లో కోవూరు సచివాలయం-2.. 86 పరుగులు చేయగా.. పోతిరెడ్డిపాలెం సచివాలయం 81 పరుగులు సాధించి ఓటమి పాలైంది. ఫైనల్ పోటీలో మొదటిగా కోవూరు సచివాలయం-2 బ్యాటింగ్ చేసి 100 పరుగులు సాధించగా.. కోవూరు-1 సచివాలయం 40 పరుగులు చేసి ఓటమి పాలైంది. కోవూరు -2 సచివాలయంలో అశోక్ అనే క్రీడాకారుడు 58 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి విజయంలో కీలకపాత్ర పోషించాడు.

## తలసేమియా చిన్నారులకు వైద్యపరీక్షలు

**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లాశాఖలోని సమావేశమందిరంలో శనివారం తలసేమియా చిన్నారులకు నగరంలో ఉన్న ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ అమరేష్‌రెడ్డి షుగర్, థైరాయిడ్, ఎత్తు, బరువు పరీక్షలను చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలు తలసేమియా చిన్నారుల వైద్యానికి, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయన్నాడు. వీరికోసం ఎంతో ఓర్పుతో వారి బాగుకోసం కష్టపడుతున్న చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ హరిత, కన్వీనర్ డాక్టర్ సీత, షేక్ పర్వీన్లను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రక్తనిధి కన్వీనర్ సిహెచ్ అజయ్ బాబు, సభ్యులు ఏ సాయిరామ్, కార్యదర్శి మస్తానయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల క్రికెట్ విజేత.. కోవూరు సచివాలయం -2



**కోవూరు జనవరి 20 ప్రభాతవార్త** : కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన కోవూరు సచివాలయం-2 క్రికెట్ క్రీడా జట్టును ఎంపీడీవో శ్రీహరి, ఎంఈవో రహీమ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి త్వరలో బుచ్చిలో జరగనున్న నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో కూడా విజయం సాధించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్‌రావు, రమేష్‌బాబు, పీఈటీలు అజయ్, జాన్సన్, క్రీడాకారులుతదితరులు ఉన్నారు.

## బీసీల పక్షపాతి చంద్రబాబు



**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** బీసీ పక్షపాతి, వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న వ్యక్తి తెలుగుదేశం పార్టీ మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నాడు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని నడిబొడ్డున బిసి సోదకులకు బిసిభవన్ కావాలని ఆకాంక్షించిన మొదటివ్యక్తి శ్రీధర్‌రెడ్డి అన్నాడు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమం కావాలంటే టీడీపీ అధికారంలోకి వచ్చి, చంద్రబాబునాయుడు సీఎంని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 9ఏళ్ళు నుండి శ్రీధర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నాడని, మరలా ప్రస్తుతం టీడీపీని నుండి పోటీ చేస్తున్న ఆయనని గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, పోలిశెట్టి, కప్పిర శ్రీనివాసులు, నెల్లూరు మురళినాయుడు, కంటే సాయిబాబా, మన్నేపల్లి రఘు, కూకటి హరిబాబుయాదవ్, చేజర్ల మహేష్, బద్దెపూడి నరసింహ, భీమినేని మురహరి, బత్తల కృష్ణ, బూడిద పురుషోత్తంయాదవ్, నూకరాజు మదన్‌కమార్‌రెడ్డి, చెక్కసాయి సునీల్, హజరత్‌నాయుడు, శైలేంద్రబాబు, మెట్టు క్రాంతి, షంషుద్దీన్, అబ్దుల్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తను పరామర్శించిన మిడతల

**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని విఆర్సీ కూడలిలో రాస్తారోకోకు దిగి, పోలీసుల తోపులాటలో గాయపడిన అంగన్వాడీ కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ నమామి గంగే ప్రముఖ్ మిడతల రమేష్, సిపిఎం నేత అజయ్‌కుమార్లు, శనివారం రామచంద్రారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పాదయాత్రలో ఎన్నికల మునుపు అంగ న్వాడీలకు జీతాలు పెంచతానని హామీ ఇచ్చిన జగన్, నేడు అదే అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయో గించడం దుర్మార్గమన్నాడు. గత రెండు నెలలుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోగా, నేడు అంగ న్వాడీలు రాస్తారోకోకు దిగడంతో, వారిని పోలీసులు నడిరోడ్డుపై మహిళలని కూడా ఈడ్చి వేయడం అతి దారుణమని రమేష్ మండిపడ్డాడు. పోలీసులు రాస్తారోకోను అడ్డుకునేందుకు మహిళలను ఈడ్వడంతో సు మారు ఏడుమందికి తీవ్రగాయాలై, ఆసుపత్రి పాలవడం జరిగిందన్నాడు. అంగన్వాడీలపై దురుసుప్రవర్తనను ఆయన తీవ్రంగా ఖండించాడు. ఇప్పటివరకు అంగన్వాడీలకు కేంద్ర సాయం మాత్రమే అందుతోందన్నాడు. జగన్ సర్కార్ వారికి ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి వేతనాలను పెంచాలని ఆయనతోపాటు సీపిఎం నేత అజయ్‌కుమార్లు డిమాండ్ చేశారు.

## మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఘనంగా జన్మదిన వేడుకలు




**కావలి రూరల్, జనవరి 20 ప్రభాతవార్త** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తనయుడు మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ జన్మదిన వేడుకలు కావలి జనసేన పార్టీ కార్యాలయంలో కావలి నియోజకవర్గ పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ పాల్గొని కేక్‌ను కట్ చేసి జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. వరుణ్‌తేజ్ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో తులతూగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టిసుధీర్, బెల్లంకొండ మస్తాన్, అగస్టీన్, సూరిపోగు రాజేష్, గుంటుపల్లి కృష్ణయ్య, మంద శ్రీను, నవీన్, శరణ్, శ్రీను, మెగా ఫ్యామిలీ అభిమానులు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అభిమానులు పాల్గొన్నారు.

## రామదూత స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ 10 వేల దుప్పట్లు పంపిణీ




**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** భగవాన్ శ్రీ రామదూత స్వామి ఆశీర్వాదంతో శ్రీ రామదూత స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పది వేల దుప్పట్లు పంపిణీ చేశారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామ ఎస్సీ,ఎస్టీ కాలనీలలో, ముసునూరు వినాయకనగర్ ఎస్టీ కాలనీ, బిట్రగుంట ఎస్టీ కాలనీలలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చేవూరు ఆశ్రమం నిర్వాహకులు విశ్రాంత ఎస్‌బిఐ అధికారి టి.శ్రీనివాసులు, బెల్లంకొండ హనుమంతరావు చౌదరి,విశ్రాంత అధ్యాపకులు యం.వి.చలపతిరావులు పాల్గొని మాట్లాడారు. శ్రీ రామదూత స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శీతాకాలపు చలి తీవ్రత ఎక్కువగా వుండటంతో రామదూత స్వామి స్పందించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పది వేలకు పైగా పేదలకు దుప్పట్లు అందజేస్తున్నామన్నారు. అందులో భాగంగా కావలి సమీపంలోని చేవూరు ఆశ్రమం ద్వారా నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 2 వేల దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ నేపధ్యంలో భాగంగా కావలి మండలంలోని కాలనీలలో చలిని తట్టుకునేలా దుప్పట్లను అందజేశామన్నారు. ఎంతోకాలంగా నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాల్ని రామదూత స్వామి చేపడుతున్నారని వారు తెలిపారు.

## నేడు శకునాలపల్లి నూతన సచివాలయం ప్రారంభం

**ఉదయగిరి, జనవరి20, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి గ్రామ నూతన సచివాలయాన్ని నేడు ప్రారంభిస్తున్నట్లు గ్రామసర్పంచ్ ముత్తుకొందు నారాయణమ్మ,శకునాలపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వైసీపీ యువనాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డిప్రారంభిస్తున్నారని వారు తెలిపారు.మండలపరిధిలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.నూతన సచివాలయ భవనానికి నిధులు మంజూరు చేసి భవనం పూర్తిఅవ్వడానికి సహకరించిన నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కులగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి



**ఉదయగిరి, జనవరి20, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలోని స్త్రీశక్తి భవన్‌లో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ మండలంలోని 12సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కులగణన కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు.ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ అభివృద్ధి,ప్రణాళికల కొరకు ఈనెల 27వ తేదీన గ్రామ సభలు నిర్వహించాలని కోరారు.ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసి ఈకెవైసీ పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ వోపిఆర్డి మల్లికార్జున పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ మంత్రిని కలిసిన చేజర్ల సుబ్బారెడ్డి

**ఉదయగిరి, జనవరి20, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని వైయస్సార్‌పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి ప్రత్యేకంగా ప్రభాతవార్తతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్ల ఉద్దేశించి ఉదయగిరి నియోజకవర్గంలోని నాయకులు,కార్యకర్తల అభిప్రాయాలను ప్రతిపక్ష పార్టీలు అనుసరించే ఎన్నికల వ్యూహాన్ని వైయస్సార్‌సీపీ పార్టీశ్రేణులు ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్లాలి మొదలగు అంశాలపై ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,నియోజకవర్గ వైసీపీ యువ నాయకులు మేకపాటి అభినవ్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసంలో ఆయనను కలిసి పలు రాజకీయ అంశాలపై చర్చలు జరిపామని,కార్యకర్తల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తగిన కార్యచరణలు రూపొందిస్తున్నామని తెలిపారు.అదే విధంగా రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని కలిసి ఉదయగిరి పట్టణ పరిసర గ్రామాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు.అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి ఖచ్చితంగా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ సర్పంచ్ అక్కుల్‌రెడ్డి,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్‌దాని,వైస్ఎంపీపీ బాలిబోయిన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుడి మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన కాశినేని



**ఉదయగిరి, జనవరి20, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుడిపాటి హరికృష్ణ ఈ మధ్య కాలంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భోగినేని కాశీరావు తక్షణమే వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణ ఆర్థిక సహాయం కింద 25వేల రూపాయలను వారి కుటుంబానికి అందించి వారికి జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిపాటి హరికృష్ణ జనసేన పార్టీ కార్యాకలాపాల్లో చాలా చురుగ్గా పాల్గొంటూ అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తుండేవాడని తెలిపారు.అలాంటి కార్యకర్తను జనసేన పార్టీ కోల్పోవడం చాలా బాధాకరమని,ఆయన లేని లోటును తీర్చేలేమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల జనసేన నాయకులు సురేంద్రరెడ్డి,చింతల శ్రీను, నరేంద్ర,మండల అధ్యక్షులు కల్లూరి సురేంద్రరెడ్డి,జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర,పాలిశెట్టి శ్రీనువాసులు,పసుపులేటి తిరుపతయ్య,శ్రీను,చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణానికి శంఖుస్థాపన



**ఆత్మకూరు ,జనవరి20,ప్రభాతవార్త :** మండలంలోని రామస్వామి పల్లి నుండి వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు నాలుగు మండలాలను కలుపుతూ 9.33కోట్ల రూపాయల వ్యయంతో రామ స్వామిపల్లి- నల్ల గొండ్ల రోడ్డు నిర్మాణానికి, బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణానికి నిధులు మంజూరై టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేశారని పిఎంజివైఎస్ 3వ దశలో భాగంగా ఆత్మకూరు మండలం రామస్వామిపల్లి నుండి బంట్లపల్లి మీదుగా , మర్రిపాడు మండలం ఖాన్‌సాహెబ్‌పేట , డిసిపల్లి , ఆత్మకూరు మండలం వెన్నవాడ, గండ్లవీడు, వింజమూరు మండలం నల్లగొండ్ల



వరకు తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నారని ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. వెన్నవాడ -గండ్లవీడు మధ్యన బొగ్గేరుపై కాజ్‌వేనిర్మాణంతోపాటు రెండు కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మాణం కూడా చేపట్టనున్నామన్నారు. రామస్వామిపల్లి నుండి డిసిపల్లి వరకు 7కిలో మీటర్లు, గండ్లవీడు నుండి నల్లగొండ్ల వరకు 3కిలోమీటర్ల మేర తారురోడ్డు నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఆదివారం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి గండ్లవీడు గ్రామంలో శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గండ్లవేడు వద్ద ఎమ్మెల్యే మేకపాటి ఆవిష్కరించనున్న పైలాన్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కార్యక్రమానికి హాజరయ్యే నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకుల కోసం ప్రత్యేక ఏర ఆపటు చేస్తున్నారు.

## ఉపయోగంలో లేని చెక్స్,స్టాంప్స్,ఆర్టికల్స్ దహనం



**నెల్లూరు అర్బన్, జనవరి20, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న జిల్లా ఖజానా స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఆర్టికల్స్,చెక్స్,స్టాంప్స్ ఉపయోగంలోలేని,ఆర్టికల్స్ చెక్స్,స్టాంపులను కమిటి ద్వారా డెస్ట్రాయ్ చేయమని ఉత్తర్వులు ఇవ్వడంతో ఆ ఉత్తర్వులను అనుకూలంగా 20వ తేదీన నెల్లూరు ఖజానా దక్షిణ ఖాళీ ప్రదేశంలో,డిస్ట్రాయ్ చేయాలని కమిటీ నిర్ణయించడంతో దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ,డిఎఫ్‌ఓ,1టౌన్ ఎస్ఐ,జిల్లా రిజిస్ట్రర్ ట్రెజరీ ఏవో,మున్సిపాలిటీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సోము అనిల్‌కుమాల్‌రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

**ఉదయగిరి, జనవరి20, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఓబయ్య పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సోము అనీల్‌కుమార్‌రెడ్డికి డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని తెలిపారు.సిరాస్థి రంగంలో డాక్టరేట్‌ను యునైటెడ్ తియోలాజికల్ సంస్థ వారు ఆయనకు డాక్టరేట్‌ను ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు.రీసర్చ్ యూనివర్సిటీ వారు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన సర్వేలో ఉదయగిరి నియోజకవర్గవాసి సోము అనిల్‌కుమార్‌రెడ్డి డాక్టరేట్‌కు ఎంపికవ్వడం ఆయన కృషికి, పట్టుదలకు,మొక్కవోని దీక్షకు లభించిన గౌరవమని తెలిపారు.చిన్ననాటి నుండి విద్యపట్ల అంకితభావం కలిగి స్థిరాస్తి రంగంగలో అంచలంచలుగా ఎదుగుతూ ఎన్నో విజయాలను అందుకుని నేడు ఒక ప్రఖ్యాన రీసర్చ్ సంస్థ ద్వారా డాక్టరేట్‌ను పొందడం అభినందనీయమన్నారు.వ్యాపారంలోనే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనదైన కృషి చేస్తున్న సోము అనిల్‌కుమార్ రెడ్డి రాజకీయాల్లో కూడా మంచి పదవులను అలంకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయనకు పలువరు పారిశ్రామిక వేత్తలు,రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ సోము అనీల్‌కుమార్‌రెడ్డి జీవితంలో మరెన్నో విజయాలను సొంతం చేసుకుని అందుకు తగ్గట్టుగా మరెన్నో పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## వైసిపి సీనియర్ నేత, మాజీ సర్పంచ్ తూపిరి పెంచలయ్య ఆకస్మిక మృతి



**బిట్రగుంట, జనవరి 20 ప్రభాతవార్త** బోగోలు మండల వైసిపి సీనియర్ నేత, మండల పార్టీ గౌరవా ధ్యక్షులు, మాజీ సర్పంచ్ తూపిరి పెంచలయ్య శుక్రవారం అర్ధరాత్రి దాటాక గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణ వార్త వినగానే కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డిలు వేర్వేరుగా సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నియోజకవర్గంలోని జిల్లా, మండల నేతలు కూడా పెంచలయ్య మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మండల వైసిపి



అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడులతో పాటు పలువురు ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్‌లు, పార్టీ నేతలు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి కొంతకాలం పాటు మండల పార్టీ కన్వీనర్‌గా, ప్రస్తుతం మండల పార్టీ గౌరవాధ్యక్షుడుగా వుంటూ అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటు అని వారు అభివర్ణించారు. ఆయన అంతిమయాత్రలో కూడా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో పాల్గొన్నారు. పెంచలయ్య అకాల మృతికి బోగోలులోని వ్యాపారసంస్థలు శనివారం స్వచ్ఛందంగా వ్యాపారస్తులు మూసివేశారు.

**పెంచలయ్య మృతికి పసుపులేటి సుధాకర్ సంతాపం...** బోగోలులో సుదీర్ఘకాలం పాటు రాజకీయాలలో వుంటూ వివాదరహితుడుగా పేరుతెచ్చుకున్న తూపిరి పెంచలయ్య అకాల మృతికి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**మాజీ ఎమ్మెల్యే విష్ణు సంతాపం...**వైసిపి సీనియర్ నేత పెంచలయ్య అకాల మృతికి మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. హైదరాబాద్ నుండి ఆయన ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## వైసీపీకి ఓటువేసి కష్టాలు పడుతున్న ప్రజలు



నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త -వైద్యం వైసీపీ, జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి ప్రజలు లేనిపోని కష్టాలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. శనివారం నగరంలోని 54వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో అబ్దుల్‌అజీజ్ పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీచేస్తూ రానున్న ఎన్నికల్లో నారాయణని తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబన్నాడు. రూ.200వందలు ఉన్న ఫించనుని ఏకంగా రూ.2వేలు ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వరదలు వచ్చిన ప్రతిసారి 54వ డివిజను ముంపుకి గురి అవుతుంటాయని, అలాంటివారికి కూడా టిడ్కో ఇళ్ళను కేటాయించలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఈ పాలకుల్లో చలనంలేదన్నాడు. ఈ డివిజన్‌లో అత్యధిక శాతం మధ్యతరగతి కుటుంబాలు ఉన్నాయని, ప్రభుత్వం ఏర్పడ్డాక వీరికోసం స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి, అభివృద్ధికి పాటుపడతానని ఆయన హామీ ఇచ్చాడు. కార్యక్రమంలో జహీర్, కప్పిర రేవతి, వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, హసీబ్, బిఎల్‌ఏ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వలసలు వెళుతున్న వ్యాపారస్తులు



**నెల్లూరు జనవరి 20, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలతో వ్యాపారస్తులు వ్యాపారాలు సజావుగా సాగక, ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 46వ డివిజనులోని గాంధీబొమ్మ సెంటర్ నుండి ఏసీ సెంటర్‌కు బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా జగన్ నిర్ణయాలతో వ్యాపారాలు సరిగా జరగడంలేదంటున్నారని తెలిపాడు. టీడీపీ హయాంలోనే అన్నిరంగాలలో అభివృద్ధి జరిగిందని ప్రజలే చెపుతున్నారన్నాడు. ఎక్కడైతే రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ బాగుంటుందో అక్కడ ప్రజలు ఆరోగ్యవంతంగా జీవిస్తారన్నాడు. దానికోసమే నగరంలో ఎస్టీఎన్ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్లు వేశామని ఆయన తెలిపాడు. 2019లో ఒక్క ఛాన్స్ అంటే ఇచ్చామని, ఇప్పుడు బుద్ధి వచ్చిందని ప్రజలు అంటున్నారన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం రూ.13లక్షల కోట్లు అప్పుచేసిందని, ఆ భారమంతా జగన్ ప్రజలపై మోపాడని పొంగూరు ఆరోపించాడు. ఈ రాష్ట్రంలో వ్యాపారాలు లేకపోవడం ఎంతోమంది వ్యాపారస్తులు హైదరాబాద్‌కి తరలిపోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుండి ప్రజలకి ప్రశాంతవాతావరణం కరువైందన్నారు. ప్రశాంతమైన వాతావరణాన్ని అందించిందని, వ్యాపారస్తులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయడం పరిపాలన చేసింది చంద్రబాబునాయుడన్నారు. సుపరిపాలన కావాలంటే టీడీపీ ఓటును వేసి గెలిపించాలని నారాయణ కోరాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, పిట్టి సత్యనాగేశ్వరరావు, కప్పిర శ్రీనివాసులు, కోకు మహేందర్‌రెడ్డి అలియాస్ చిన్నబ్బాయ్య, దశయ్య, మణికుమార్, బిఎస్‌సీ లోకేష్, వెంకటేష్, మణిశేఖర్, బిఎల్‌ఏ అఖిల్, రాజేష్, బ్రహ్మంగుప్తా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అభియాన్‌లో పాల్గొన్న కందుకూరి



**కావలి రూరల్, జనవరి 20 ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీ రామచంద్రాపురం గ్రామంలో వేంచేసియున్న రామమందిరంలో శనివారం మందిర్ క్షేత్ర విశేష స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సహ కోశాధికారి,డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, బోర్డు ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ పాల్గొని చీపురుతో రామాలయం ఆవరణాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, మండల అధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు, నాయకులు నరేంద్ర, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలను పరామర్శించిన బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు టౌన్, జనవరి 20, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ హక్కుల సాదన కోసం చేపట్టిన నిరసనలో భాగంగా వీఆర్సీ సెంటర్ వద్ద రాస్తారోకో నిర్వహించిన అంగన్‌వాడీలు, పోలీసుల మధ్య జరిగిన తోపులాటలో గాయపడిన అంగన్‌వాడీలను భారతీయ జనతా పార్టీ నాయకులు మిగతల రమేష్ పరామర్శించి జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ సర్కార్ నేడు అదే అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గం అని ఆరోపించారు. గత 40 రోజులుగా దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ రోజు రాస్తారోకోకి దిగిన అంగన్‌వాడీలను పోలీసులు ఈడ్చి వేయడం వలన ఏడు మంది అంగన్‌వాడీలు ఆసుపత్రి పాలు కావాల్సి వచ్చింది. అంగన్‌వాడీలపై పోలీసుల దురుసు ప్రవర్తనను ఖండిస్తున్నామని, ఇప్పటి వరకు అంగన్‌వాడీలకు కేంద్ర సాయం మాత్రమే అందుతూ ఉంది జగన్ సర్కార్ వారికి ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారి వేనతాలు పెంచాలని రమేష్ డిమాండ్ చేశారు. రామచంద్రారెడ్డి హాస్పిటల్‌లో గాయపడిన సీపీఎం నేత అజయ్‌కుమార్‌ను ఈ సందర్భంగా పరామర్శించారు.

## సుదర్శన యాగానికి పెద్దఎత్తున తరలిన బుచ్చి నాయకులు



**బుచ్చి జనవరి 20 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆయన తనయుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో రాజుపాళెంలో నిర్వహించిన నారికేళ సహిత రసలింగేశ్వర (పాదరస) మహా రుద్రాబిషేకం, సుదర్శనయాగినికి బుచ్చిరెడ్డిపాళెం నుండి నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,కౌన్సిలర్లు,వైసిపి నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. నాయకులు టెంకాయాలు కొట్టి, రుద్రాబిషేకంలో పాల్గోని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## పేదల ఆరోగ్యానికి సిఎం పెద్దపీట



ఆత్మకూరు ,జనవరి20,ప్రభాతవార్త : నెల్లూరు మేకపాటి క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 2.38లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్హన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ప్రతి ఇంటికి వైద్యం అందిస్తున్నారని అయినప్పటికీ బయట రాష్ట్రంలో వైద్యం చేయుంచుకన్నువారికి ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్యానికి సంబంధించి బాధితులు ఏవిధంగా నష్టపోకుండా ముఖ్యమంత్రి సహాయనిధిని అందజే స్తున్నారన్నారు. నియోజకవర్గంలోని ఏఎస్‌పేట మండలం కావలి యడవల్లికి చెందిన బండారు వెంకటేశ్వర్లుకు 33వేలు, మర్రిపాడు మండలం చినమాచనూరుకు చెందిన బోరెడ్డి లక్ష్మమ్మకు 75వేలు, చేజర్ల మండలం నాగులవెలటూరుకు చెందిన కొరకూటి నారాయణకు మంజూరైన 1.30లక్షల సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - ఎమ్మెల్యే



**ఆత్మకూరు,జనవరి20,ప్రభాతవార్త :** నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ వాహనచోదకులు వాహానాలను నడిపే సమయంలో తమ కుటుంబాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. రహదారి భద్రతకు సంబంధించి జాగ్రత్తలతో కూడిన ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని , సీటు బెల్టు తప్ప నిసరిగా ధరించాలని వాహా నాలను నడిపే సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని , ద్విచక్ర వాహనచోదకులు వాహనం నడిపే సమ యంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాలన్నారు. రవాణా శాఖ అధికారులు శనివారం నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు జాతీయ రహదారి భద్ర తా మాసోత్సవాలను నిర్వహిస్తారని అధికారుల సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో కూనం సుధాకర్‌రెడ్డి, ఆత్మకూరు ఎం.వి.రాఘవులు పాల్గొన్నారు.

## కావలి తెలుగుదేశం పార్టీ టికెట్‌ను పసుపులేటికి ఇవ్వాలి



**కావలి, జనవరి 20 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గం కనకపట్నం కావాలంటే తెలుగుదేశం పార్టీ టికెట్‌ను పసుపులేటి సుధాకర్‌కు అప్పుజెప్పాలని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్, సీనియర్ టిడిపి నేత డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు డిమాండ్ చేశారు. కావలి పట్టణంలోని పిఎస్ఆర్ ఛారి టబుల్ ట్రస్ట్ వైద్యశాలలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,పారిశ్రామికవేత్త పసు పులేటి సుధాకర్ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అన్నారు. ఈ నియో జకవర్గంలో ఎంతోకాలంగా సేవా కార్యక్రమాలు,గుప్తదానాలు చేస్తూ అందరికి సుపరిచితుడుగా నిలిచారన్నారు. అందుచేత కావలి టిడిపి అభ్యర్థిగా పసుపులేటి సుధాకర్‌ను నియ మించాలన్నారు. బిసిలకు పెద్దపీట వేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే వుందన్నారు. సామాన్య బిసి కులంలో జన్మించిన తనకు గతంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి కావలి మున్సిపల్ చైర్మన్‌గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో విజయం సాధించానన్నారు. 1987 సంవత్సర ప్రత్యక్ష మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ చైర్మన్‌గా విజయం సాధించానన్నారు. ఎన్టీఆర్ బాటలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పయనిస్తున్నారన్నారు. అన్ని రకాల అర్హతలు కలిగిన బిసి సామాజిక వర్గానికి చెందిన పసుపులేటి సుధాకర్‌కు కానీ ఆయన సతీమణి కాపు సామాజిక వర్గానికి చెందిన సుగుణమ్మకు గాను టిడిపి టికెట్ కేటాయించాలన్నారు. తాను కావలి మున్సిపల్ చైర్మన్‌గా కావలి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేసి చూపించానన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తులుగా పసుపులేటి దంపతులు వున్నారన్నారు. పసుపులేటి సుధాకర్, సుగుణమ్మలు అల్లుడు, కూతురుతో సమానమన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు స్పందించి బిసి కోటా కింద పసుపులేటి సుధాకర్‌కు టిడిపి టికెట్ ఇవ్వాలన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎటువంటి విభేదాలు లేకుండా అందరితో సఖ్యతగా వుంటూ కలుపుకుపోయే మనస్తత్వం సుధాకర్‌ది అన్నారు. ఒక వేళ టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పసుపులేటి సుధాకర్ పోటీ చేసి కావలి నియోజకవర్గ ప్రజలకు అండగా వుంటూ అభివృద్ధికి పాటుపడతారన్నారు.

## దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అబివృద్ధి,సంక్షేమ పధకాలు



**గుండవోలు(రాపూరు),జనవరి20ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజలకు వివిధ పథకాల ద్వారా ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలనుభారతీయజనతా పార్టీ అందిస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్ నాయుడు తెలిపారు.శనివారం రాపూరు మండలంలోని గుండవోలు,అకిలివలస,పెనుబర్తి గ్రామలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలోఆయన పాల్గోని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ పథకాలను వివరించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ముద్ర లోన్లు ద్వారా పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సబ్సీడీతో రుణాలను ఇస్తున్నారని వాటీ ద్వారా లబ్ధీదారులు మేకలు,గోర్రెలు,నాటు కోళ్ళు, పందులు పెంచుకోని అభివృద్ధి చెందాలని, అదేవిధంగా మన బారత ప్రధాని నరేంద్ర మోడి దేశంలోని పేద బడుగు,బలహీన వర్గాల మహిళలు కట్టెలు పెట్టి వంట చేసుకుంటున్నందున వల్లవచ్చే పోగ ద్వారా మహిళలు,చిన్నపిల్లలు అనారోగ్య పాలు అవుతున్నరని గుర్తించి వారికి ఉజ్వల యోజన పథకం కింద పోగ రహిత దేశంగా మార్చలన్న సంకల్పంతో మహిళలకు ఉజ్వల యోజన ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌లు, విశ్వకర్మయోజన,కిసాన్ సమ్మన్ యోజన, సుకన్య సమృద్ది యోజన, వంటి అనేక పథకాలతో ప్రజలకు అనేక విధాలుగాలబ్ధీ చేకూర్చుతున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాల గూర్చి ప్రజలకు అర్ధమయ్యేలావివరించాల్చిన అవసరం అధికారులపై వుందని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ప్రజలకు మోడీ క్యాలెండర్‌లు,సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాపూరు మండల బిజేపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, మహిళా మోర్చా నాయకురాలు కృపావతి,బిజేపి నాయకులు సామర్ల జయసింహా,మండలంలోని పలువురు బిజేపి నాయకులు,కార్యకర్తలు,మండలంలోని వివిధ శాఖల అధికారులు,ప్రజలు పాల్గోన్నారు.

## కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



పెంచలకోన(రాపూరు),జనవరి20ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం పెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారు జామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం, పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంక రింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోచ్చరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని,స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఇన్‌చార్జ్ ఇఓ కె. జనార్ధన్ రెడ్డి,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## సిద్దవరంలో గడప,గడపకు శ్రీరాముని పవిత్ర అక్షింతలు



**సిద్దవరం(రాపూరు),జనవరి20ప్రభాతవార్త** మండలంలోని సిద్దవరం గ్రామంలో శనివారం పరమ పవిత్రమైన ఆయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు గడప,గడపకు రామభక్తులు పంపిణీ చేశారు. నెల్లూరు ఇస్కాన్‌కు చెందిన పలువురు రామభక్తులు శ్రీరామ నామస్మరణలు చేసుకుంటూ గ్రామస్తులతో కలసి తలపై పవిత్ర అక్షింతలను ఉంచుకోని భజనలు చేస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి స్వామి వారి అక్షింతలను పంపిణీ చేశారు. రామప్రతిష్ట రోజున ఉదయం నుండి గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించడంతో పాటు ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు స్వామివారి విగ్రహ ప్రతిష్టకు సంబందించిన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు.ఆ రోజు సాయంత్రం ప్రతిఒక్క హిందువు 5 దీపాలను వెలిగించి రెండు దీపాలను ఇంట్లో దేవుని వద్ద, ఒక్క దీపం తులసి కోట వద్ద,మరో రెండు దీపాలు ఇంటి వాకిలి వద్ద వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ సభ్యులు, సమరసత సేవా సంస్థ సభ్యులు,ఇస్కాన్ సభ్యులు పాల్గోన్నారు.

## రాపూరులో అంగన్‌వాడీ కార్యకర్తల రాస్తారోకో



**రాపూరు,జనవరి20ప్రభాతవార్త** తమ సమస్యలు పరిష్కరించాలని రాష్టంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తు న్న దీక్షలలో బాగంగా 40వ రోజైన శనివారం రాపూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు,సహయకులు బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాట్యువిటీ అమలు చేయాలని, టిఏ.డిఏ బిల్లు లను ఇవ్వాలని, ప్రమాద బీమా కింద రూ.5లక్షలుచెల్లించాలని,పదవీ విరమణ తరువాతద సగం ఫించన్‌ను ఇవ్వాలని గత 40 రోజులుగా ధర్నా చేస్తున్నా పట్టించుకోనిప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలను బెదిరించడం,వారిపై కేసులు నమోదు చేయడం,బలవంతంగా నోటీసులుఇవ్వడం తీసుకోకపోతే ఉద్యోగాలను తోలగి స్తామని హెచ్చరికలు జారీ చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయపరమైన కోర్కెలు తీర్చాలని ఆయనడిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ప్రమీలా, జయసుధ,సుజాత, ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు పాల్గోన్నారు.

## శ్రీ లక్ష్మీనృసింహుని అన్న ప్రసాదానికి రూ.1,51,111లు



**పెంచలకోన(రాపూరు),జనవరి20ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాధానికి శనివారం బెంగుళూరుకు చెందిన భక్తులు రూ..1,51,111 విరాళాన్ని అందజేశారు.ముందుగా కోనకు వచ్చిన స్వామివారి భక్తులు బెంగుళూరుకు చెందిన నరసాపురం హరిప్రసాద్,సింధూలు స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఇన్‌చార్జ్ ఇఓ కె.జనార్ధన్ రెడ్డిని కలసి వారి తల్లితండ్రులు కీ.శే. నరసాపురం చెంగమ్మ,తిరుపాలయ్యల జ్ఞాపకార్ధం రూ.1,51,111లు ఆందజేశారు. స్వామి వారి అన్నదానానికి మహారాజ పోషకులుగావిరాళం ఆందజేసిన దాతలకు ఆలయ ఇఓ కె.జనార్ధన్ రెడ్డి, స్వామి వారి తీర్ధప్రసాదాలు,స్వామి వారి చిత్రపఠాన్ని ఆందజేశారు. వీరి వెంట ఆలయ అర్చక స్వామి శశి స్వామి తదితరులున్నారు.